# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 24 మే, 2017.

పట్టణాల్లో పారిశుద్ధ్య పనులను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పే ప్రయత్నాలను విరమించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

సంస్కరణల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలు, గ్రామాలలోని పౌరసేవలను ప్రైవేటీకరించడానికి పూనుకుంటున్నది. అందులో భాగంగానే జివో నెం.279ను తీసుకువచ్చింది. పట్టణాల్లో చెత్త సేకరణను ప్యాకేజిలవారీగా ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని చూడడం ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించడమే. ఇప్పటికే పట్టణాలు, గ్రామాల్లో పారిశుద్ధ్యం నిర్వహణ అంతంతమాత్రంగానే ఉంటున్నది. ఇప్పుడు పారిశుద్ధ్యం ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ప్రైవేటు సంస్థలు ప్రజల అవసరాలను పట్టించుకోవు. చెత్త పన్ను పేరుతో ఇప్పటికే ప్రజల ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రైవేటు సంస్థలకు పారిశుద్ధ్య భాధ్యతలు అప్పగిస్తే నిర్వహణా వ్యయం భారం అంతా ప్రజల మీదే పడుతుంది.

ఒకవైపు పారిశుద్ధ్యాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తూ మరోవైపు ముఖ్యమంత్రి వాటర్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం మరింత ఆందోళనకరం. క్రమంగా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వం తన బాధ్యతల నుండి వైదొలగుతూ పౌరసేవలన్నింటిలోను ప్రైవేటు సంస్థలు/కార్పొరేషన్ల పెత్తనాన్ని పెంచుతున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం పౌరసేవల నిర్వహణ కోసం అవసరమైన కార్మికులను కాంట్రాక్టు పద్ధతుల్లో నియమించుకునేది. ఇప్పుడు పనులనే కాంట్రాక్టులకు అప్పగించడానికి పూనుకున్నది.

ఇది అమలు జరిగితే కార్మికులు ఉద్యోగాలు కోల్పోతారు. ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయడం లేదు. 15 సంవత్సరాలుగా ప్రజారోగ్య విభాగంలో 1780 పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిని భర్తీ చేయకుండా ఇప్పుడు ఏకంగా పనులనే ప్రైవేటు పరం చేయడం దుర్మార్గం.

ప్రభుత్వం పౌరసేవలను ప్రైవేటీకరించే ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను తిప్పి కొట్టాలని స్థానిక సంస్థల పాలకమండళ్లను, ప్రతినిధులను సిపిఐ(యం) కోరుతున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి